


## అడల్ట్స్ ఓన్లీ!

# గ్రీన్ సిగ్నల్

-కృష్ణ

ఎన్నోరోజుల నుంచి ఎదురుచూసిన అవకాశం రాబోతోంది. ఎప్పట్నించో వల వేస్తున్న పిట్ట చేతికి చిక్కబోతోంది. నా మనసంతా ఆనందంలో తేలిపోతోంది.

ఏంది బాబూ! ఏందీ ఎవ్వారం! అంటున్నారా. పాయింటుకొస్తున్నా.

మాయింట్లో పనిచేసే పనిమనిషి ఎంతో అందంగా వుంటుంది. సినీస్టార్‌లా వుంటుంది. మనిషి చామన ఛాయైనా, అందంగా కళకళలాడే ముఖం, సన్నని నడుము, ఆ ఒంపులు, సొంపులు, ఎత్తులు, పల్లాలు, అబ్బబ్బబ్బ నన్ను పిచ్చెత్తిచ్చేస్తూ వుంటాయి.

చచ్చాం! మా ఆవిడ చుట్టుపక్కల లేదు గదా! హమ్మయ్య. లేదులెండి. ఇక వినండి. మా పనిమనిషికి పెళ్లయిందని పిల్లల తల్లని చెప్పినా మీరు నమ్మరు.

మా పక్కింటి అంకుల్ రిటయిరయి ఎప్పుడూ ఇంట్లోనే వుంటాడు. ఆయన దానివైపు ఎప్పుడూ లొట్టలేస్తూన్నట్టు చూస్తాడని, మెటికలు విరుస్తూ గొణుగుతూ వుంటుంది. కానీ ఆ గొణుగుడులో కోపం కన్నా, తన అందం ఆయన్ని కూడా ఆకర్షిస్తోందన్న సంతోషమే ఎక్కువ కనిపిస్తుంది.

అది పక్కనుంచి వెళుతున్నప్పుడల్లా నరాలు జివ్వుమని లాగేవి. ఒకసారి ఎవ్వరూ చూడకుండా పట్టుకోబోతే నవ్వుతూ తూనీగలాగా పారిపోయింది. మా ఆవిడతో చెప్పి గొడవ చేస్తుందేమోనని భయపడ్డా. కానీ మామూలుగానే పనికి రాసాగింది.

ఆరోజు సెకండ్ సాటర్ డే. ఆఫీసుకు శలవు. మా ఆవిడ పక్కింటావిడతో కలసి 'ఇంట్లో రామయ్య, వీధిలో కృష్ణయ్య' సినిమాకెడ్తానంటే మ్యాట్నీకి సంతోషంగా పంపించా. ఇక మా పనిమనిషితో ఇవాళ అటో ఇటో తేల్చుకోవాలని ఎదురు చూస్తున్నా.

అవసరమైతే డబ్బు కూడా ఆశ పెట్టాలని జేబులో పెట్టుకున్నా. కానీ మూడైంది, నాలుగైంది, అయిదు గంటలైనా దాని పత్తాలేదు. 'ఆశా నిరాశేనా, మిగిలేదీ చింతేనా, అంతా భ్రాంతియేనా' అని పాడుకోబోయే సమయానికి, దూరం నుంచి అప్సరలా, వయారంగా నడుచుకుంటూ వస్తున్న మా పనిపిల్ల కనిపించింది. లోపలికి రానిచ్చి దబుక్కున గట్టిగా వాటేశా. అది ఖంగారుపడి, 'అమ్మగారు', 'అమ్మగారు' అంది.

''లేరులే, సినిమాకెళ్ళారు. ఇప్పుడిప్పుడే రారు'' అంటూ ఆబగా దాని ముఖం మీద, మెడ మీద ముద్దులు పెడ్తున్నా.

''ఏంటి బాబుగారు-ఎవరైనా వస్తే'' అంది.

''అంటే ఎవరూ రాకపోతే ఇష్టమేనన్నమాట'' అంటూనే కౌగిలి బిగించా.

''అబ్బా! ఇంత గట్టిగానా'' అంది గోముగా.

''ఏం మీ ఆయన కన్నానా!'' అన్నా దాన్ని కవ్విస్తూ.

''దొంగ చచ్చినోడు, వాడికింత బలం ఎక్కడ చచ్చిందీ'' అంది.

దాంతో నాకు తిక్కరేగిపోయింది.

దాన్ని గోడవైపునకునెట్టి బలమంతా వుపయోగించి గరిగా నొక్కడం, దాంతో అది ఇక తట్టుకోలేక ''అమ్మో!'' అనటం దాని జాకెట్ హుక్ ఫట్ మనటం ఒకేసారి జరిగాయి.

దాని శరీరం కూడా బాగా వేడెక్కినట్టనిపించింది.


ఇంక ఆలశ్యం చేయకుండా దానిని రెండు చేతుల్తో పైకెత్తి మంచం వైపు నడవసాగా. అది రబ్బరు బొమ్మలా ఎంతో తేలిగ్గా వుంది!

అది జరగబోయే డేంజర్ గ్రహించి, బాగా గింజుకుని కిందకి దూకేసింది. అప్పుడే పక్కింట్లో గడియారం ఆరుగంటలు కొట్టటం వినిపించింది.

''ఛీ! డామిట్!

అప్పుడే ఆరైపోయిందా! నీకోసం మూడు గంటల్నించి ఎదురు చూస్తూవుంటే, ఇంత ఆలస్యంగా వచ్చి నా ప్లానంతా పాడు చేశావు'' అన్నా కోపంగా.

''ఆహా! మా బాబే! ఇంకా నయం. నేను మూడు గంటలకే వచ్చి వుంటే యీపాటికి మూడు నెలల కడుపుతో వెళ్ళే దాన్ని. మా ఆయనసలే ఆపరేషను చేయించుకు




న్నాడు. ఏమయినా అయిందో నన్ను ఛంపేస్తాడు'' అంది సరసంగా నా ముక్కు పట్టి తిప్పుతూ.

దాని బుగ్గమీద ముద్దెడుతూ నువ్వు కూడా నాకు పెట్టవా అని అడిగా.

''ఆహా! జేబులో డబ్బులు జేబులో వుంటే అవన్నీ యిస్తానేంటి'' అంటూ నా జేబులో డబ్బులు లాక్కొని పరుగెత్తింది.

ఆ తర్వాత అది పనంతా పది నిమిషాల్లో చేసి వెళ్ళిపోయింది.

అప్పటి నుంచి తరచు పదో పరకో యిచ్చి కౌగిలింతలు, ముద్దులు ఇచ్చి పుచ్చుకునేవాణ్ణి.




కానీ దాన్ని ఎలాగైనా పూర్తిగా అనుభవించాలని ప్లాన్లు వేయసాగా. ''హోటల్లో రూం తీసుకంటా, నాతోరా, మూడొందలిస్తా, ''అన్నా.

ఒకసారి దాన్ని చాటుకి పిలిచి.

అది ముందు భయపడి ఒప్పుకోలేదు. కానీ చివరికి అయిదొందలకి సెటిలయింది.

ముందుగా, ఒక మారు మూలవున్న స్టూడియోకి దాన్ని రిక్షాలో తీసికెళ్ళి ఒక ఫోటో తీయించుకున్నా. ఒకవేళ మేము హోటల్ రూంలో వుండగా పోలీసు రైడైతే-దాని మెళ్ళో తాళి వుంటుంది. నా పర్సులో మా ఫోటో వుంటుంది. తేలిగ్గా మేము భార్యాభర్తలమని నమ్మించవచ్చు.

కానీ అసలు సమస్య ఏమిటంటే, ఇప్పటి దాకా మా ఆవిడగానీ, పక్కింటి అంకుల్ గానీ ఏమాత్రం అనుమాన పడకుండా కథ నడిపించా. మా ఆవిడ అసలే చాలా షార్ట్ టెంపర్డ్ మనిషి. ఈ వ్యవహారం ఏమాత్రం బయటపడ్డా, నాకు పర్మెనెంట్‌గా గుడ్ బై చెప్పినా చెప్పేస్తుంది.

కానీ నేటిదాకా, అదే మంచం దాకా రాబోతున్న యీ అందమైన అనుభవాన్ని వదులుకోవటం ఎలా?

మా పనిమనిషి యీ మధ్య నేనిచ్చే డబ్బుల్తో, ఏవేవో కొనుక్కుని బాగానే అలంకరించుకోస్తోంది.

ఒకసారి మా ఆవిడ ''ఏమే! రోజు రోజుకు పోకులెక్కువౌతున్నాయి'' అంది.

''కష్టపడి సంపాయించుకుంటున్నాను. కొనుక్కుంటున్నాను'' అంది నా వైపు కొంటెగా చిరునవ్వుతో చూస్తూ.

తర్వాత అది పనంతా పది నిముషాల్లో చేసి వెళ్ళిపోయింది. అప్పటి నుంచి తరచు పదో పరకో యిచ్చి కౌగిలింతలు, ముద్దులు ఇచ్చి పుచ్చుకునేవాణ్ణి. కానీ దాన్ని ఎలాగైనా పూర్తిగా అనుభవించాలని ప్లాన్లు వేయసాగా. ''హోటల్లో రూం తీసుకంటా, నాతోరా, మూడొందలిస్తా,'' అన్నా. ఒకసారి దాన్ని చాటుకి పిలిచి. అది ముందు భయపడి ఒప్పుకోలేదు. కానీ చివరికి అయిదొందలకి సెటిలయింది.

మా ఆవిడ పసిగట్టేస్తుందేమోనని భయపడి చచ్చా.

కానీ ఆవిడ ఏ కళ నుందో, ఏమీ పట్టించుకోకుండా తేలిగ్గా నవ్వేసి వూరుకుంది- అంటే నా సామర్థ్యం మీద మా ఆవిడకు అంత నమ్మకం, 'కం' అపనమ్మకమా?

ఏమైతేనేం ప్రస్తుతానికి గండం గడిచిందని 'తేలిగ్గా వూపిరి పీల్చుకున్నా.'

''ఏడుకొండలవాడా! వెంకటరమణా! ఈ వ్యవహారమంతా నేననుకున్నట్టుగా జరిగితే, నీ కొండకొస్తాను స్వామీ'' అని మొక్కుకుందామనుకుని, ఇలాంటి వ్యవహారాల్లో స్వామి సహకరిస్తాడో లేదో అని డౌటొచ్చి వూరుకున్నా.

తర్వాత మా పనిమనిషితో-'ఇలా అమ్మగార్కి అనుమానమొచ్చేట్టు మాట్లాడొద్దు'' అన్నా-

అది ''ఆ!''అని మూతి మూడు వంకర్లు తిప్పి, వయ్యారంగా నా గుండెలమీంచి నడుచుకుంటూ పోయింది.

కానీ తర్వాత అనిపించింది. మా ఆవిడంటే నాకు భయమనే నా బలహీనతను బయటపెట్టి నా పిలక దానిచేతికి అందిచ్చానేమోనని-

ఇదంతా గతం-

రేపు ఆదివారం నాడు సిటీకి చాలాదూరంగా వున్న హోటల్లో రూముకు దాన్ని తీసుకెళ్ళాలని ప్లాను.

కానీ రాత్రి నాకు చాలా ఎక్సయిటింగ్‌గా వుండి, నిద్ర పట్టటల్లా. ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడు దాన్తో ఆ అందమైన అనుభవం పొందుతానా అని- కానీ మనసులో చాలా భయంగా గూడా వుంది- నాకు నా భార్యంటే చచ్చే ప్రేమ- కానీ యీ 'కొసరు' అనుభవం కూడా కావాలి. మాగన్నుగా నిద్ర పట్టింది.

★★★

మా పనిమనిషి ధీమాగా నావద్దకువచ్చి, ''నాకు అయిదువేల రూపాయలు కావాలి'' అంది-

''ఎందుకే అంత డబ్బు'' అంటే

''ఎందుకేటీ- నాకు కావాలంతే, ఇవ్వకపోతే అమ్మగారికి అంతా చెప్పేస్తా''

★★★

''బాబూ!'' అంది మా అందాల పనిమనిషి.

ఏవిటే అంటే,

''మొన్నటిదానికి నాకు కడుపైంది.. పుట్టబోయే బాబుకు తండ్రిగా వుంటావా? లేక పదివేలిస్తే కడుపు తీయించుకుంటా''

★★★

అది దాని పిల్లలకు ''అడుగోరా మీ నాన్న!'' అని చూపించగానే వాళ్ళంతా, ''నాన్నా! నాన్నా!'' అంటూ నా వెంటపడ్డారు.

ఇదంతా మా ఆవిడ కంటపడింది.

★★★

మా పనిమనిషి వాళ్ళాయన వద్ద అమాయకంగా ఏడుస్తూ, నన్ను చూపించి, ''ఆయనే, నేనెంత వద్దని ఏడ్చినా వినకుండా, నన్ను రేప్ చేశారు'' అని చెప్పింది.

దాంతో వాడు కోపంగా కత్తి పట్టుకుని నన్ను చంపుతా అని నా వెంట పడ్డాడు- పోలీసులు గూడా నా వైపే చూస్తున్నారు.

★★★

మా ఆవిడ కోపంగా ''ఇక ఆ పనిమనిషితోనే వుండండి. మీకు గుడ్ బై'' అని నేనెంత బతిమాల్తున్నా వినకుండా వెళ్ళిపోతోంది. ''పోకు, వెళ్ళిపోకు'' అని కలవరిస్తూ మంచం మీంచి దొర్లికింద పడ్డా.

''అబ్బా! ఇవన్నీ కలలా! నే చెయ్యబోయే వ్యవహారంలో ఇన్ని చిక్కులున్నాయా!'' అనుకుని పక్కన చూస్తే నా భార్య ప్రశాంతంగా నిద్రబోతోంది.

ఇంత అందమైన, అమాయకమైన భార్య వుండగా, పనిమనిషితో వ్యవహారం నడిపించబోయానా! ఛీ! ఇంకా నయం- నడిపించి లేనిపోని చిక్కుల్లో ఇరుకున్నాకాదు- ''నాకు నా భార్యే కావాలి''

అనుకుంటుండగా, నా భార్య నిద్రలో దొర్లి, కళ్ళు తెరిచి.

''ఏమండి నిద్ర పట్టటల్లేదా'' అంది బద్ధకంగా.

''నాకు నువ్వే కావాలి- ఇంకెవ్వరూ వద్దు'' అన్నా ఆవేశంగా.

ఆమె కొంతసేపు అర్థం కానట్టు చూసి.

''అబ్బా! ఈయనెక్కడి పిల్లాడమ్మా రాత్రి, అపరాత్రి ఎప్పుడూ 'ఆ' ఆలోచనలే, 'ఊ' అని నవ్వుతూ అటు తిరిగి పడుకుంది.

'అమ్మో! గ్రీన్‌సిగ్నల్' అనుకుని సంతోషంగా నా భార్యని నా వైపు తిప్పుకున్నా!

★